

## సివిల్స్‌లో శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

నిజామాబాద్ అర్బన్, జూన్ 18: హైదరాబాద్ ఎస్సీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో బంజారాహిల్స్‌లో నిర్వహించే సివిల్స్ ప్రిలిమినరీ, మెయిన్స్ పరీక్ష ఉచిత శిక్షణ కోసం ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి శశికళ తెలిపారు. డిగ్రీ ఉత్తీర్ణులై వార్షిక ఆదాయం 3లక్షలకు మించనివారు ఆన్‌లైన్‌లో ఈనెల17 నుంచి జూలై 10వ తేదీ వరకు టీఎస్‌స్టడీసర్కిల్.కో.ఇన్ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. జూలై 21న నిజామాబాద్‌లో రాతపరీక్ష నిర్వహించడం జరుగుతుందని వివరాలకు 040-23546552, 7702175493 నెంబర్లలో సంప్రదించాలన్నారు.

# మళ్లీ పెరగనున్న భూముల ధరలు!



- జిల్లాలో మార్కెట్ ధరలను పరిశీలిస్తున్న అధికారులు
- వ్యవసాయ, వ్యవసాయేతర భూముల ధరల నిర్ధారణ
- ప్రతిపాదనల తయారీలో అధికారుల నిమగ్నం
- ప్రభుత్వ నిర్ణయం ఆధారంగా రిజిస్ట్రేషన్ ఛార్జీలు త్వరలో పెరిగే అవకాశం
- గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే భారీగా పెరిగిన భూముల ధరలు
- మరోసారి ధరలు పెంచేందుకు కసరత్తు చేస్తున్న ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం

**గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో భారీగా పెరిగిన భూముల ధరలు.. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి పెంచేందుకు యోచిస్తోంది. వ్యవసాయ, వ్యవసాయేతర భూముల ధరలను పెంచేందుకు కసరత్తు చేస్తోంది. ఈ నేపథ్యంలో ఆయా జిల్లాల్లో మార్కెట్ ధరలను పరిశీలించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించింది. ఈ మేరకు అధికారులు కార్పొరేషన్, మున్సిపల్ పరిధిలోని భూముల విలువను లెక్కకడుతూ ప్రదిపాదనలు సిద్ధం చేస్తున్నారు. దీంతో భూముల క్రయవిక్రయదారులపై భారీగా భారం పడనుంది.**

నిజామాబాద్, జూన్ 18 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జిల్లాలో భూముల ధరలు మళ్లీ పెరగనున్నాయి. ప్రభుత్వ నిర్ణయంతో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్, తహసీల్దార్లు మార్కెట్ ధరలను పరిశీలిస్తున్నారు. ఆయా ప్రాంతాలను, భూముల ధరలను బట్టి ప్రతిపాదనలను సిద్ధం చేస్తున్నారు. వ్యవసాయ భూముల ధరలతో పాటు వ్యవసాయేతర భూముల ధరలను నిర్ధారిస్తున్నారు. కార్పొరేషన్, మున్సిపాలిటీ, మండల కేంద్రాలు, జాతీయ రహదారులు, గ్రామాల వారీగా పరిశీలించి భూముల విలువ కడుతున్నారు. ప్రస్తుతం ఉన్న రిజిస్ట్రేషన్ ధరలను బట్టి ఎంత పెంచాలో నిర్ణయించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఉమ్మడి జిల్లా పరిధిలో సబ్‌రిజిస్ట్రార్‌లతో పాటు రెవెన్యూ అధికారులకు ప్రభుత్వం నుంచి ఆదేశాలు అందడంతో ప్రతిపాదనల తయారీలో నిమగ్నమయ్యారు. నిర్ణీత సమయంలో అన్ని పరిశీలించి ప్రభుత్వానికి పంపించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

### గత ప్రభుత్వ హయాంలో భారీగా పెరిగిన ధరలు

రాష్ట్రంలో గత ప్రభుత్వ హయాంలో భూముల రిజిస్ట్రేషన్ ధరలు భారీగా పెరిగాయి. రెవెన్యూ పెంచుకునేందుకు 2021, 2022 సంవత్సరంలో రెండు దఫాలు భూముల ధరలు పెరిగాయి. వ్యవసాయ భూములతో పాటు వ్యవసాయేతర భూముల ధరలను 20 నుంచి 40 శాతం వరకు పెంచారు. మున్సిపాలిటీలు, నగర కార్పొరేషన్ పరిధిలో 50 శాతం వరకు ఈ ధరలను పెంచారు. రిజిస్ట్రేషన్ చార్జీలు ఒకేసారి పెరగడం వల్ల కొనుగోలు చేసే వారితో పాటు అమ్మకాలు చేసే వారిపై కూడా భారీగా భారం పడింది. తప్పనిసరి పరిస్థితుల్లో పెరిగిన ధరలకు అనుగుణంగానే కొనుగోలు చేశారు. భూములు, ఆస్తులను రిజిస్ట్రేషన్లు చేసుకుంటున్నారు. అయితే రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ధరల పెంపుపై ఆలోచిస్తోంది. అధికారులతో సమీక్షిస్తోంది. ధరలు పెంచేందుకు ప్రతిపాదనలను సిద్ధం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖతో పాటు రెవెన్యూ శాఖ అధికారులకు ఆదేశాలు ఇవ్వడంతో అధికారులు ప్రస్తుతం ప్రతిపాదనలు తయారు చేసేందుకు సిద్ధమయ్యారు. ఉమ్మడి జిల్లా పరిధిలో నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్, బోధన్, ఆర్మూర్, భీంగల్, కామారెడ్డి, ఎల్లారెడ్డి, దోమకొండ, భిక్కనూర్, బాన్సువాడ పరిధిలో సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉన్నాయి. వీటి పరిధిలోనే ప్లాట్లు, వ్యవసాయేతర ఆస్తులను రిజిస్ట్రేషన్ చేస్తున్నారు. ప్రభుత్వానికి భారీగానే ఆదాయం వస్తుంది. ఇవేకాకుండా వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్లు ఉమ్మడి జిల్లా పరిధిలోని తహసీల్దార్ కార్యాలయాల్లో జరుగుతుండటం వల్ల ఆదాయం పెరిగింది. గత ప్రభుత్వం లాగానే ప్రస్తుతం ఈ ప్రభుత్వం కూడా కొంత మొత్తంలో పెంచే అవకాశం ఉండటంతో ప్రధానంగా రియల్ ఎస్టేట్ ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలపై దృష్టి పెట్టి మార్కెట్ వాల్యూను లెక్కకడుతున్నారు.

### నగర పరిధిలో జోరుగా రియల్ ఎస్టేట్

నిజామాబాద్ నగరం పరిధిలో రియల్ ఎస్టేట్ ఎక్కువగా కొనసాగుతోంది. కార్పొరేషన్ పరిధితో పాటు 'నుడా' పరిధిలో ఎక్కువ మొత్తంలో వెంచర్లు వస్తున్నాయి. అపార్ట్‌మెంట్ల నిర్మాణం కూడా ఎక్కువగా జరుగుతోంది. నిర్మాణ ధరలు పెరగడం వల్ల మార్కెట్ ధరలు కూడా భారీగా పెరిగాయి. నిజామాబాద్ కార్పొరేషన్ పరిధిలో మానిక్‌భండార్, ముబారక్‌నగర్, పాంగ్రా, అర్సపల్లి, బోర్గాం, మాధవనగర్‌తో పాటు నాగారం ప్రాంతాల్లో నిర్మాణాలు ఎక్కువ అవుతున్నాయి. భూముల విలువలు కూడా భారీగా పెరిగాయి. నిర్మాణం ఎక్కువగా ఉండటం వల్ల ఈ ప్రాంతాల్లో గత ప్రభుత్వ హయాంలోనే ఎక్కువగా ధరలను పెంచారు. నగరం పరిధిలో ముఖ్యంగా వాణిజ్యం ఎక్కువగా జరిగే గంజ్‌రోడ్, గాంధీచౌక్, బస్టాండ్, ఖలీల్‌వాడి, వినాయక్‌నగర్, హైదరాబాద్‌రోడ్ ప్రాంతాల్లో గజం లక్ష నుంచి రెండు లక్షల వరకు ధర ఉంది. గతంలోనూ మార్కెట్ వాల్యూకు అనుగుణంగా రిజిస్ట్రేషన్‌ను పెంచారు. మళ్లీ ఈ ప్రాంతంలో పెరగనుంది. బోధన్, ఆర్మూర్, కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలో ఎక్కువ మొత్తంలో రియల్ ఎస్టేట్ జరుగుతుంది. కామారెడ్డి, ఆర్మూర్ మున్సిపాలిటీల పరిధిలో జాతీయ రహదారి ఉండటం వల్ల దానివెంట వెంచర్లు ఎక్కువగా వెలిశాయి. వ్యవసాయ భూములు కూడా వ్యవసాయేతర భూములుగా మార్చి అమ్మకాలు చేస్తున్నారు. పూర్తిస్థాయిలో ప్లాట్లుగా మార్చి విక్రయిస్తున్నారు. బోధన్, బాన్సువాడ మున్సిపాలిటీ పరిధిలో కూడా ఎక్కువ మొత్తంలో ధరలు గతంలోనే పెరిగాయి. ప్రస్తుతం అన్ని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిలో వ్యవసాయేతర భూముల రిజిస్ట్రేషన్ ఎక్కువగా వెంచర్ల ప్లాట్లు జరగడం వల్ల ఆదాయం వస్తుంది. ప్రస్తుతం ఆ వెంచర్లను బట్టి మార్కెట్ ధరలకు నిర్ణయించి ప్రతిపాదనలను అధికారులు సిద్ధం చేస్తున్నారు. వీటితో పాటు జాతీయ రహదారి వెంట ఉన్న అన్ని మండలాల పరిధిలోని భూముల ధరలు ఒకేసారి పెరగడం వల్ల వాటి మార్కెట్ వాల్యూను బట్టి ధరలను నిర్ణయిస్తున్నారు. ఇవేకాకుండా మండలాల పరిధిలో ఉన్న వ్యవసాయ భూముల ధరలు కూడా గడిచిన మూడు నాలుగేళ్లలో ఎక్కువగా పెరిగాయి. ఎక్కువ మంది వ్యాపారులు, ఉద్యోగులు ఇతర వర్గాలు భూములను కొనుగోలు చేయడం వల్ల ఈ ధరలు పెరుగుతున్నాయి. వీటిపైన దృష్టిపెట్టిన అధికారులు పూర్తిస్థాయిలో నజర్ పెట్టి ఈ ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. ప్రభుత్వ నిర్ణయం ఆధారంగా మున్సిపాలిటీల పరిధిలో 20 నుంచి 30 శాతం వరకు, మండలాల పరిధిలో 10 నుంచి 20 శాతం వరకు పెరగనుంది. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని ఉమ్మడి జిల్లా పరిధిలోని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల అధికారులు తెలిపారు. వ్యవసాయ భూములకు సంబంధించి కూడా ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని తహసీల్దార్లు తెలిపారు.

# ప్రమాదకరంగా కల్వర్టు

- తరచూ ప్రమాదాలు
- పట్టించుకోని అధికారులు

వేల్పూర్, జూన్ 18: మండలంలోని లక్కోర గ్రామ సమీపంలో 63వ జాతీయరహదారిపై కోతకు గురైన కల్వర్టు వంతెన ప్రమాదకరంగా మారింది. సంవత్సరం క్రితం భారీ వర్షాల వల్ల కల్వర్టు వంతెన తెగిపోయింది. అయితే అధికారులు కల్వర్టు మీదుగా వాహనాలు వెళ్లకుండా రోడ్డుపై సగభాగం వరకు తాత్కాలికంగా అడ్డుగోడను నిర్మించి చేతులు దులుపుకున్నారు. ఏడాది గడుస్తున్నా.. కల్వర్టు వంతెనకు మరమ్మతు చేయక పోవడంతో వాహనాదారులు తరచూ ప్రమాదాల బారిన పడుతున్నారు. కల్వర్టు అడ్డుగోడను వాహనదారులు రాత్రి వేళ గమనించకపోవడంతో తరచూ ప్రమాదాల బారిన పడుతున్నారు. ఈనెల 4వ తేదీన అర్ధరాత్రి కారుపై వెళ్తూ అడ్డుగోడను గమనించి కారు వేగాన్ని అకస్మాత్తుగా తగ్గించడంతో వెనుక నుంచి వస్తున్న లారీ కారును ఢీకొనడంతో సిరిసిల్ల జిల్లా మానాలకు చెందిన ఐదుగురికి తీవ్రగాయాలు అయిన విషయం తెలిసిందే.



లక్కోరలో జాతీయ రహదారిపై ప్రమాదకరంగా కల్వర్టు ఇలా..



# చినుకు చింత!

- జిల్లాలో సరైన వర్షాలు లేక అల్లాడుతున్న అన్నదాతలు
- పంటల సాగుకు జంకుతున్న రైతులు
- బోర్లకింద జలాలు ఉన్న రైతులు మాత్రమే సాగుకు మొగ్గు
- ఎస్సారెస్పీలో భారీగా తగ్గిన నీటిమట్టాలు

నిజామాబాద్, జూన్ 18 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జిల్లాలో ఇప్పటి వరకు సరైన వర్షాలు లేక రైతులు అల్లాడుతున్నారు. వానాకాలం సీజన్‌పై ఆందోళన చెందుతున్నారు. వర్షాకాలం ఆరంభమై రోజులు గడుస్తున్నా ఇప్పటి వరకు భారీ వర్షం పడలేదు. చెరువులు, కుంటల్లోకి నీళ్లు చేరలేదు. వర్షాలు తగినంత పడకపోవడం వల్ల రైతులు పంటలు వేసేందుకు జంకుతున్నారు. బోర్ల కింద కొంతమంది సాగు చేసినా ఎక్కువ మొత్తంలో పంటలు వేసేందుకు వేచిచూస్తున్నారు. భారీ వర్షాలు పడ్డ తర్వాతనే వేసేందుకు సిద్ధమవుతున్నారు. జిల్లాలో గత సంవత్సరం సరాసరి సగటు వర్షపాతం నమోదైన ఈ సంవత్సరం మాత్రం ఇప్పటి వరకు పడలేదు. జిల్లాలో ఉన్న 33 మండలాల్లో కేవలం 11మండలాల్లో సాధారణ వర్షపాతం నమోదైంది. మిగతా 22 మండలాల్లో సాధారణ వర్షపాతం కంటే తక్కువగా వర్షం పడింది. జిల్లాలోని ప్రధాన ఎస్సారెస్పీ ప్రాజెక్టులో నీటిమట్టం డెడ్‌స్టోరేజీకి చేరుకుంది. భారీ వర్షాలు పడి వరదలు మొదలైతేనే రైతులు పెద్ద ఎత్తున ఆరుతడి పంటలతో పాటు వరినాట్లు వేసేందుకు సిద్ధమవుతున్నారు.

### ఊపందుకోని సాగు విస్తీర్ణం

జిల్లాలో వానాకాలం సాగు మొదలైంది. జూన్ ఆరంభం నుంచి ప్రతి సంవత్సరం రైతులు వానాకాలం పంటలను సాగు చేస్తున్నారు. ఈ సంవత్సరం కూడా అదే రీతిలో సాగు చేసేందుకు సిద్ధమయ్యారు. ప్రతియేడు జూన్ మొదటి లేదా రెండో వారంలో ఒకటి నుంచి రెండు భారీ వర్షాలు పడితే పంటలను సాగు చేసేవారు. ఈ సంవత్సరం జల్లులు, ఓమోస్తారు వర్షం పడటం వల్ల రైతులు ఇప్పటి వరకు పెద్ద ఎత్తున పంటలు వేయలేదు. జిల్లాలో ఈ మూడు వారాల్లో సగటు వర్షపాతం కంటే తక్కువగా నమోదైంది. జిల్లాలో 33 మండలాలు ఉండగా కేవలం 11 మండలాల్లోనే సాధారణ వర్షం నమోదైంది. జిల్లాలో వాతావరణ శాఖ లెక్కల ప్రకారం వానాకాలం ఆరంభం నుంచి ఇప్పటి వరకు 86.3 మిల్లీ మీటర్ల వర్షం పడాల్సి ఉండగా 57.9 మిల్లీ మీటర్ల వర్షం మాత్రమే పడింది.

### ఎండిన చెరువులు, కుంటలు

జిల్లాలో భారీ వర్షాలు పడకపోవడం వల్ల ఇప్పటి వరకు చెరువులు, కుంటల్లో నీళ్లు చేరలేదు. జిల్లాలో 80 శాతం చెరువుల్లో డెడ్‌స్టోరేజీలో నీళ్లు ఉన్నాయి. యాసంగిలో ఎక్కువ మొత్తంలో వినియోగించడం వల్ల నీళ్లు తగ్గిపోయాయి. ఉన్న నీళ్లు కూడా ఎండకు ఆవిరి కావడం, చెరువుల కింద ఉన్న బోర్లు ఎక్కువగా పనిచేయడం వల్ల నీటిమట్టాలు తగ్గిపోయాయి.

### ఎస్సారెస్పీలో 8.085 టీఎంసీలకు చేరిన నీటిమట్టం

జిల్లాలో యాసంగి సాగుకు ఎక్కువగా నీటిని వినియోగించడం వల్ల ప్రస్తుతం ఎస్సారెస్పీలో నీటిమట్టం భారీగా తగ్గిపోయింది. ఉన్న నీళ్లు కూడా తాగునీటికే సరిపోయే పరిస్థితి ఉంది. ప్రాజెక్టు నీటిమట్టం 1091 అడుగులకు గాను ప్రస్తుతం 1067.10 అడుగుల నీళ్లు ఉన్నాయి. ప్రాజెక్టులో 80.5 టీఎంసీలకు గాను ప్రస్తుతం 8.085 టీఎంసీల నీళ్లు ఉన్నాయి. వర్షాలు భారీగా పడితే ప్రాజెక్టులోకి నీళ్లు వస్తే వ్యవసాయానికి కూడా విడుదల చేసే అవకాశం ఉంది. గత సంవత్సరం ఇదే సమయానికి ప్రాజెక్టులో 1065.10 అడుగుల నీళ్లు ఉండగా 15.986 టీఎంసీల నీళ్లు ఉన్నాయి. ప్రస్తుతం గత సంవత్సరం కంటే సగం మాత్రమే నీటి నిల్వలు ఉన్నాయి. ఎగువనున్న మహారాష్ట్రలో భారీ వర్షాలు పడితే ఎస్సారెస్పీకి గోదావరి, హరిద, మంజీరా నదుల నుంచి వరదలు వస్తే భారీగా నీటిమట్టం పెరిగే అవకాశం ఉంది.

# టమాటా కిలో రూ. 100

## కొనుగోలుకు జంకుతున్న జనాలు





బోధన్‌రూరల్/ఎడపల్లి జూన్ 18: అన్ని వంటకాల్లో వాడే టమాటా ధర రోజురోజుకూ పెరిగిపోతోంది. మంగళవారం బోధన్ డివిజన్‌లోని మార్కెట్‌లలో కిలో టమాటా ఏకంగా 100 రూపాయలకు విక్రయించారు. ఒక్కసారిగా టమాటా ధర పెరగడంతో కొనుగోలు దారులు అవాక్కయ్యారు. నిన్నా మొన్నటి వరకు రూ.50 నుంచి రూ.60 ఉన్న టమాటా మార్కెట్‌లో ఒక్కసారిగా వంద రూపాయలకు విక్రయించడంతో కొనుగోలుదారులు వెనకడుగు వేశారు. టమాటాతో పాటు కొత్తిమీర 200రూపాయలకు కిలో, వచ్చిమిర్చి 120 రూపాయలు కిలో ఇలా కూరగాయల ధరలు వంద రూపాయలకు పైగా చేరుకున్నాయి. మంగళవారం ఎడపల్లి సంతలో కిలో టమాటా ధర వంద రూపాయలకు విక్రయించడంతో ఆచితూచి కొనుగోలు చేశారు. అలాగే బెండకాయ, బీరకాయలతోపాటు ఇతర కూరగాయల ధరలు సైతం మండిపోవడంతో సంతలో కొనుగోలుదారుల సంఖ్య గణనీయంగా తగ్గింది. కాగా, వారానికి సరిపడా కూరగాయలు కొందామని ఎడపల్లి సంతకు వెళితే కూరగాయ ధరలు మండిపోయాయని ఓ మహిళ వాపోయింది. ధరలు కొండెక్కడంతో ఏం కొనాలో అర్థం కాలేదని, మధ్య తరగతి కుటుంబాలకు పెరిగిన ధరలు పెను భారంగా మారాయని వాపోయింది.

# ఎడారిగా మారిన కప్పలవాగు

- ముఖం చాటేసిన వరుణుడు
- రోజురోజుకూ పడిపోతున్న భూగర్భజలాలు

భీమ్‌గల్ రూరల్, జూన్ 18: జిల్లాలో మొన్నటి వరకు భానుడి ప్రతాపానికి భూగర్భజలాలు పాతాళానికి పడిపోయాయి. యాసంగిలో వందల ఎకరాల్లో పొలాలు ఎండిపోయాయి. అయితే వానాకాలం ప్రారంభమై పదిహేను రోజులు గడుస్తున్నా.. ఇప్పటివరకు వర్షాల జాడ కానరావడంలేదు. దీంతో రోజురోజుకూ భూగర్భ జలాలు తగ్గుముఖం పడుతున్నాయి. వ్యవసాయ బోరుబావుల్లో నీరు సైతం తగ్గుముఖం పడుతోంది. గత సంవత్సరం ఈ పాటికే సమృద్ధిగా వర్షాలు కురిసి చెరువులు, కుంటలు, వాగులు వంకలు పొంగిపొర్లాయి. ప్రస్తుతం నీరులేక చెరువులు, కుంటలు, వాగులు, వంకలు వెలవెలబోతున్నాయి. భీమ్‌గల్ కప్పలవాగు చుక్కనీరు లేక ఎడారిని తలపిస్తోంది. కప్పలవాగుపై నిర్మించిన చెక్‌డ్యాంలు నీరులేక ఖాళీగా దర్శనమిస్తున్నాయి. కప్పలవాగు పరీవాహక ప్రాంత పంటపొలాల్లోని బోరుబావుల నుంచి కూడా చుక్కనీరు రావడం లేదు.



వర్షాలు లేక ఎడారిని తలపిస్తున్న కప్పలవాగు చెక్‌డ్యాం

# తిమ్మక్‌పల్లిలో వృద్ధురాలి హత్య

కామారెడ్డిటౌన్, జూన్ 18: కామారెడ్డి మండలంలోని తిమ్మక్‌పల్లి గ్రామంలో సోమవారం రాత్రి రాగుల లక్ష్మీ(70) హత్య జరిగినట్లు దేవునిపల్లి ఎస్‌ఐ రాజు తెలిపారు. తిమ్మక్‌పల్లి గ్రామానికి చెందిన రాగుల రాజశేఖర్ అనే వ్యక్తి తన తండ్రిని కొడుతుండగా రాజశేఖర్ ఇంటిపక్కనే ఉన్న రాగుల లక్ష్మీ అటు వైపుగా వెళ్తుండగా రాజశేఖర్ పాతకక్షలతో ఆమె కాళ్ల మీద దాడి చేయడంతో ఆమె కిందపడింది. దీంతో ఆమె ఎడమచెవి కణతపై ఇటుకలతో విచక్షణ రహితంగా దాడి చేశాడు. ఆమెను వెంటనే కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో వైద్యులు హైదరాబాద్‌కు రిఫర్ చేశారు. అక్కడి నుంచి ఆమెను తరలిస్తుండగా మార్గమాధ్యలో మృతి చెందినట్లు ఎస్‌ఐ తెలిపారు. మృతురాలి కొడుకు రాగులపెద్దనర్సింలు ఇచ్చిన ఫిర్యాదుమేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ వివరించారు.

## అత్తను చంపిన కోడలుకు రిమాండ్

బిచ్కుంద, జూన్ 18:మండలంలోని బండరెంజల్ గ్రామానికి చెందిన దోబ్బబాలవ్వ(65) అనే మహిళ ఈనెల 14న హత్యకు గురైందని ఎస్‌ఐ మోహన్‌రెడ్డి తెలిపారు. దోబ్బబాలవ్వకు, ఆమె కోడలు దోబ్బ అంజవ్వకు వడ్ల అమ్మకం ద్వారా వచ్చిన రూ.48 వేల డబ్బుల విషయంలో గొడవ జరిగింది. దీంతో బాలవ్వ గొంతును అంజవ్వ గట్టిగా నొక్కడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలి భర్త విట్టబోయి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదుచేసి దర్యాప్తు జరుపుతుండగా బాలవ్వ చనిపోవడంతో భయపడి అంజవ్వ అక్కడినుంచి పారిపోయిందని ఎస్‌ఐ తెలిపారు. మంగళవారం అంజవ్వ వచ్చిపోలీసుస్టేషన్‌లో లొంగిపోగా ఆమెను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్‌ఐ తెలిపారు.

## బైక్ అదుపు తప్పి ఒకరి మృతి

బీబీపేట, జూన్ 18:బీబీపేట మండలంలోని జనగామ గ్రామశివారులో బైక్ అదుపు తప్పి దోర్నాల రాజయ్య(45) మృతిచెందినట్లు ఎస్‌ఐ ప్రభాకర్ తెలిపారు.దోమకొండ మండలం అంచనూర్ గ్రామానికి చెందిన రాజయ్య ద్విచక్రవాహనంపై మల్కాపూర్ గ్రామానికి వెళ్లి తిరిగి వస్తుండగా జనగామ గ్రామశివారులో వాహనం అదుపుతప్పి క్రిందపడడంతో తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. దీంతో స్థానికులు కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడంతో అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారని ఎస్‌ఐ వివరించారు.

## ప్రజలకు ఆరోగ్యసిబ్బంది విధులు సక్రమంగా నిర్వహించాలి

రామారెడ్డి, జూన్ 18:ప్రజలకు అందుబాటులో ఉండి ఆరోగ్యసిబ్బంది విధులు సక్రమంగా నిర్వహించాలని రామారెడ్డి పీహెచ్‌సీ వైద్యాధికారి సురేష్ పేర్కొన్నారు. రామారెడ్డి ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు.


ఈనెల 21న బ్రహ్మాండమైన విడుదల



చందు ఎంటర్‌టైన్‌మెంట్స్ రిలీజ్
దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
CHANDU ENTERTAINMENTS 9912499933

ఈనెల 21న బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ
PARAM JYOTHI FILMS 9848028739

ఈనెల 22న బ్రహ్మాండమైన విడుదల



VISHNU VARSHA CREATIONS THRO MEGHANA FILMS 9246585220

ఈనెల 21న బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,6.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 10.00am
SUNCHIN CINEMAS THRO NTR CINEMAS 9030161717

ఈనెల 21న బ్రహ్మాండమైన విడుదల




లక్ష్మీకళ సినిప్లెక్స్ - మూసాపేట్ 11.30am
PARAM JYOTHI FILMS 9848028739

ఈనెల 21న బ్రహ్మాండమైన విడుదల



OCEAN FILM ENTERTAINMENT THROUGH - V.R.KOLLI - 9849761038/9966973749

ఈనెల 21న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00
RUSHIKESHWAR FILM DISTRIBUTOR 9849076540

SUPER DUPER BLOCK BUSTER HIT నేడే చూడండి



సప్తగిరి 70ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
మల్లికార్జున 70 - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30 | రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.20,5.55,10.30 | అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 2.00,7.10,10.50
MYTHRI MOVIE DISTRIBUTORS LLP

ఈనెల 21న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
శ్రీకృష్ణ 70ఎంఎం ఎ/సి - ఆలియాబాద్
DREAM GATE PRODUCTIONS THRO PARAMJYOTHI FILMS 98480 28739



# హైలెవల్ బ్రిడ్జిలో నాణ్యత లోపాలు

● ఏడాది గడవక ముందే బ్రిడ్జికి ఇరువైపులా కోతకు గురైన సైడ్ మొరం ● వాహనదారులకు తప్పని తిప్పలు ● పట్టించుకోని అధికారులు


మనోహరాబాద్, పడకల్, కలిగోట్ గ్రామాల మధ్య నిర్మించిన బ్రిడ్జి


బ్రిడ్జిపై సిమెంట్ కొట్టుకుపోయి కంకర తేలిన దృశ్యం


కురిసిన వర్షాలకు బ్రిడ్జికి ఇరువైపుల కోతకు గురైన దృశ్యం

జక్రాన్‌పల్లి,జూన్ 18: గ్రామీణ ప్రాంతాలకు వెళ్లేందుకు ప్రభుత్వం కోట్ల నిధులు వెచ్చించి రోడ్లు, బ్రిడ్జిలు నిర్మిస్తున్నారు. రోడ్లు, బ్రిడ్జి నిర్మాణాలు పూర్తయినప్పటికీ ఏడాది గడవక ముందే చెడిపోతున్నాయి. వివరాల్లోకి వెళితే జక్రాన్‌పల్లి మండలంలోని మనోహరాబాద్, పడకల్, కలిగోట్ గ్రామాల మధ్య సుమారు రూ.3కోట్ల 95లక్షలతో హైలెవల్ బ్రిడ్జిని నిర్మించారు. ఏడాది గడవక ముందే ఈ బ్రిడ్జిలో లోపాలు ఎత్తిచూపుతున్నాయి. 28 సెప్టెంబరు 2023న అప్పటి నిజామాబాద్‌రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ఈ బ్రిడ్జిని ప్రారంభోత్సవం చేశారు. ఈ బ్రిడ్జి నిర్మాణానికి కూడా రూ.3కోట్ల 95 లక్షల నిధులు మంజూరు చేయించారు. గత ఏడాది, ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు బ్రిడ్జికి ఇరువైపులా మట్టి మొరం కొట్టుకుపోయి భారీగా కోతకు గురైంది.ఒక సైడ్‌కు సిమెంట్ రాళ్ల తెట్టె కొట్టుకు పోయింది. బ్రిడ్జిపై సిమెంట్ కొట్టుకుపోయి కంకరతేలి దీంతో బ్రిడ్జివద్దకు రాగానే ఇరువైపుల వెళ్లే వాహనదారులు కంకర తేలడంతో నానా ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలం అయినందున భారీ వర్షాలు కురిస్తే బ్రిడ్జికి ఇరువైపులా సైడ్‌లకు మొరం కొట్టుకుపోయి. బీటీరోడ్డు అంచు కోతకు అరయ్యే అస్కారం ఉంది.ఈబ్రిడ్జి నిర్మించి ప్రారంభోత్సవం చేసి ఏడాదిగడవక ముందే పనుల్లో . నాణ్యత లోపాలు ఎత్తిచూపడంతో అధికారుల పర్యవేక్షణ కరువైం దని దీంతో ఈబ్రిడ్జి నిర్మాణంలో నాణ్యత లోపాలు ఏర్పడు తున్నా యని ప్రజలు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం,సంబంధిత అధికారులు స్పందించి బ్రిడ్జికి ఇరువైపుల కొట్టుకు పోయిన సిమెంట్ రాళ్ల తెట్టేను, అలాగే ఇరువైపుల కొట్టుకుపోగా కోతకు గురై ప్రాంతంలో మళ్లీ మొరం పనులు చేయించాలని,బ్రిడ్జిపై కొట్టుకు పోయిన సిమెంట్ కొట్టుకుపోయి తేలిన కంకర ప్రాంతంలో పనులను చేయి ంచాలని,అలాగేఈబ్రిడ్జిచిన్న పనులుచేయించాలనిప్రజలు కోరుతున్నారు.

### చెడిపోయిన వాటి పనుల మరమ్మతులు చేయిస్తాం

మండలంలోని మనోహరాబాద్, పడకల్, కలిగోట్ గ్రామాల మధ్య నిర్మించిన హైలెవల్ బ్రిడ్జి పనులు పూర్తి చేసి ప్రారంభోత్సవం చేశాం. ఈ బ్రిడ్జి పనుల్లో కొన్ని పనులు మిగిలిపోయాయి. మిగతా పనుల కోసం రూ.40లక్షల నిధుల మంజూరుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తాం.గత ఏడాది కురిసిన భారీ వర్షాలకు కొట్టుకుపోయిన సిమెంట్ రాళ్ల తెట్టేను బ్రిడ్జిపై తేలిన కంకర మరమ్మత్తు పనులను, బ్రిడ్జికి ఇరువైపుల మొరం కొట్టుకుపోయి కోతకు గురైన ప్రాంతంలో మొరం పనులను చేయిస్తాం. నిధులు మంజూరు అయిన వెంటనే పనులు చేయిస్తాం.

- ప్రవీణ్, ఆర్‌అండ్‌బీ ఏఈ, జక్రాన్‌పల్లి

## జాతీయ రగ్బీ పోటీలకు సిరికొండ విద్యార్థి ఎంపిక

సిరికొండ జూన్ 18: ఈ నెల 25 నుంచి 26 వరకు పూనేలో జరిగే జాతీయ రగ్బీ క్రీడల పోటీలకు సిరికొండ హైస్కూల్ విద్యార్థి బాదవత్ ఆకాష్ ఎంపికయినట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు అబ్బన్న తెలిపారు. పూనేలోని చత్రపతి శివాజీ స్పోర్ట్స్ మైదానంలో రెండు రోజుల పాటు జరిగే జాతీయ క్రీడల పోటీలకు జిల్లా జట్టుకు ఆకాష్ ప్రాతినిధ్యం వహిస్తారని ఆయన తెలిపారు. ఆకాష్‌ను మంగళవారం ప్రాఠశాల ప్రధానోపాధ్యాయులు సతీష్‌కుమార్ అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గంగాధర్ సునిత, పాల్గొన్నారు.

## ద్వితీయ శ్రేణి నాయకులంటే పోచారానికి చులకన భావం

● కాంగ్రెస్‌లోకి తీసుకోవద్దని పార్టీ నాయకుల డిమాండ్

కోటగిరి,జూన్18: అధికారమే పరమావధిగా బావించి ద్వితీయశ్రేణి నాయకులను ఎదగనివ్వకపోగా వారిపట్ల చులకన భావంతో వ్యవహరించే మాజీ స్పీకర్, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీలోకి తీసుకోవద్దని ఆ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారనే ప్రచారంతో ఆందోళన చెందుతున్న కాంగ్రెస్ నాయకులు మంగళవారం పొతంగల్ మండల కేంద్రంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ శంకర్ మాట్లాడుతూ పోచారం 40ఏళ్ల రాజకీయ జీవితంలో ఏ పార్టీ అధికారంలోకి వస్తే ఆ పార్టీలోకి వచ్చి రాష్ట్రస్థాయిలో ఉన్నత పదవులు అనుభవించారన్నారు. రాజకీయంగా తన కుటుంబం ఎదగాలే తప్ప మరెవరు ఎదగకుండా ఉండేలా నియోజకవర్గాన్ని తన చెప్పు చేతల్లో పెట్టుకున్నారని ఆరోపించారు. తన ఆస్తులను, పదవులను కాపాడుకోవడంతో పాటు తన కుటుంబ సభ్యులకే ఉన్నత పదువులు ఇప్పించుకోవడంలో ఎమ్మెల్యే పోచారం గిట్ట అని ఆరోపించారు. ఆయన సుదీర్ఘ రాజకీయ జీవితంలో నియోజకవర్గం నుంచి ఓఎమ్మెల్సీ పదవి, జిల్లాస్థాయి పదవులను ద్వితీయ శ్రేణి నాయకులకు ఇప్పించే ప్రయత్నం చేయలేదన్నారు. ప్రతిపక్ష నాయకులను తన అధికార బలంతో ఇబ్బందులకు గురి చేశారని ఆరోపించారు. వారిపై కేసులు పెట్టించి భయభ్రాంతులకు గురి చేశారని వాపోయారు. పోచారం ఎన్ని ఇబ్బందులు పెట్టిన కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని పని చేశామన్నారు. ఇటీవల జరిగిన ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేశారని పేర్కొన్నారు. ఇలాంటి సమయంలో పోచారంను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానిస్తే తమ రాజకీయ భవిష్యత్ అంధకారం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మనోభావాలకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు పోచారంను కాంగ్రెస్ పార్టీలోకి తీసుకోవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పవన్, ఎంపీటీసీవీరేశం, నాయకులు రాంరెడ్డి, హన్మంతు, వలీయొద్దీన్, మన్సూర్, అహ్మద్ పాల్గొన్నారు.


పొతంగల్‌లో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

## పార్క్ ఫెన్సింగ్‌ను తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలి

సుభాష్‌నగర్, జూన్ 18: వినాయక్‌నగర్‌లోగల గణేష్‌నగర్ పార్క్ ఫెన్సింగ్‌ను తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలని వినాయక్‌నగర్ గణేష్‌నగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో అధ్యక్షుడు బలరాం, జనరల్ సెక్రెటరీ మహిపాల్‌రెడ్డి, ట్రెజరర్ రాజేశ్వర్, శ్యామ్‌సుందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## బావ గొంతు కోసిన బావమరిది

● కుటుంబ కలహాలే కారణం ● కేసునమోదు


గాయపడ్డ నీలస్వామి

లింగంపేట, జూన్ 18 : లింగంపేట మండలంలోని మెంగారం గ్రామ సమీపంలో సోమవారం రాత్రి బంధువుతో కలిసి సొంత బావ గొంతు కోసిన బావమరిది. వివరాలు ఇలా ఉన్నాయి. కోమట్ పల్లి గ్రామానికి చెందిన సునితను బోనాల్ గ్రామానికి చెందిన నీల స్వామికి ఇచ్చి కొన్ని సంవత్స రాల క్రితం వివాహం చేశారు. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. సంసారం విషయంలో భార్యభర్తలు గొడవ పడ్డారు. 8నెలల క్రితం సునిత భర్తను వదిలి పిల్లలను తీసుకుని తల్లిగారింటికి వెళ్లింది. చెల్లెలును బావ స్వామి ఇబ్బందులు పెడుతున్నాడని ఆవేశా నికి గురైన బావమరిది నవీన్ బావ స్వామి పై పగ పెంచుకున్నాడు. నవీన్ తమ సమీప బంధువు నాగిరెడ్డిపేట మండలం జప్తి జానకంపల్లి గ్రామానికి చెందిన సుధాకర్‌తో కలిసి సొంత బావను హత్య చేయాలని ప్లాన్ వేశాడు.ఈక్రమంలో సోమవారం రాత్రి మెంగారంగ్రామంలో కల్లు దుకాణంలో నవీన్, సుధాకర్, నీల స్వామిలు కలిసి కల్లు తాగారు అనంతరం కోమట్‌పల్లి గ్రామానికి వెళ్లేందు కు బయలు దేరారు. మెంగారం బస్టాండ్ వద్దకు రాగానే నవీన్, సుధాకర్‌లు ఒక్కసా రిగా నీల స్వామిపై కత్తులతో దాడి చేసి గొంతుకోశారని వారి నుంచి తప్పించుకుని గ్రామంలోకి పరుగుపెట్టగా నవీన్, సుధాకర్‌లు పారిపోయారు. విషయాన్ని పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఏఎస్సై ప్రకాశ్ గ్రామానికి చెరుకుని తీవ్రంగా గాయపడ్డ స్వామిని ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్యసేవలు అందిస్తున్నారు. బాధితుడి తల్లి నీల అల్లెవ్వ పిర్యాదు మేరకు కేసునమోదు చేసుకుని దర్యప్తు చేస్తున్నట్లు ఏఎస్సై తెలిపారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వివిధ కోర్సులకు దరఖాస్తులు చేసుకోవాలి

ఆర్మూర్‌రూరల్, జూన్18: ఆర్మూర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వివిధ గ్రూప్‌లలో అడ్మిషన్‌లు తీసుకుంటున్నామని విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ సిహెచ్.నర్సయ్య ఒక ప్రకటనలో కోరారు. ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్‌ఈసీ, వీవోసీ, సీటీ గ్రూప్‌లలో తెలుగు మీడియం, ఇంగ్లీష్ మీడియం విభాగాల్లో అడ్మి షన్‌లు జరుగుతున్నాయన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అనుభ వజ్ఞులైన అధ్యాపకులచే అత్యుత్తమ విద్యబోధన అందజేస్తున్నా మన్నా రు. ఎస్సీ, ఎస్టీ, బీసీ వారికి బాలురు, బాలికలకు వేర్వేరు హాస్టల్ వసతి, ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ, ఉచిత బస్‌పాస్ సౌకర్యంతో పాటు ఎన్‌ఎస్‌ఎస్ సౌకర్యం కూడా కల్పిస్తున్నామన్నారు. చదువులో వెనుక బడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని, క్రీడల్లో విద్యార్థు లను ప్రోత్సహిస్తున్నామని ఆయన తెలిపారు. పదవ తరగతి ఉత్తీర్ణు లైన విద్యార్థిని విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాల్లోనే చేరాలని ప్రిన్సిపాల్ కోరారు.

## జాతీయ రహదారిపై వాహనాల దారి మళ్లింపు

డిచ్‌పల్లి,జూలై 18: మండల కేంద్రంలో మంగళవారం ఎస్సై మహేశ్ ఆధ్వ ర్యంలో రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనాల దారి మళ్లింపు కార్యక్రమా న్ని ఏర్పాటు చేశారు. నిజామాబాద్-డిచ్‌పల్లి రహదారి నుంచి తెలంగాణ విశ్వవిద్యాలయంకు వెళ్లే వాహనాలు ఒకే రోడ్డుపై వెళ్లుండటంతో రోడ్డు ప్రమాదాల నివారణకు సూచిక బోర్డులను ఏర్పాటు చేశారు. దీంతో చాలా వాహనాలు తిరిగి వెళ్లక తప్పలేదు.

## ఏళ్లు గడుస్తున్నా మరమ్మతులకు నోచుకోని రోడ్డు

● అనునిత్యం ప్రమాదాలు ● పట్టించుకోని అధికారులు


అధ్వానంగా మారిన ఏర్గట్ల నుంచి మెట్‌పల్లికి వెళ్లే రోడ్డు

ఏర్గట్ల, జూన్ 18: మండలం కేంద్రంలోని జగిత్యాల జిల్లా మెట్‌పల్లికి వెళ్లే రోడ్డు ఏళ్ళు గడుస్తున్నా మరమ్మత్తులకు నోచుకోవడం లేదు. తేలికపాటి వర్షానికే రోడ్డు అధ్వానంగా మారడంతో ప్రయాణీలకు ఇబ్బందులు తప్పడం లేదు. గత రెండు మూడు రోజులు క్రితం కురిసిన తెలికపాటి వర్షానికే రోడ్డు బురదమయంగా మారడంతో ప్రయాణీకులకు ఇబ్బందులు తప్పడం లేదు. అనునిత్యం వాహనధారులు ప్రమాధాలకు గురవతున్నా సంబంధిత అధికారుల తీరు మాత్రం మారడం లేదు. రోడ్డుపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడటంతో వాహనధారులు రోడ్డుపై వెళ్ళాలంటే జంకుతున్నారు. ఇట్టి విషయమై మండల సర్వసభ్య సమావేశంలో ప్రజాప్రతినిధులు అట్టి అంశాన్ని లేవనెత్తినప్పటికీ ఆర్అండ్‌బి అధికారులు స్పందించక పోగారోడ్డు మరమ్మత్తులక నోచుకోవడం లేదు. వర్షాకాలం దృష్ట్యా అధికారులు స్పందించి రోడ్డు మరమ్మత్తు పనులు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## డిచ్‌పల్లిలో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ


ఎంపీపీ కార్యాలయంలో ప్రజాపాలన దరఖాస్తులను స్వీకరిస్తున్న దృశ్యం

డిచ్‌పల్లి,జూన్ 18:మండల పరిషత్ కార్యాలయంలో పలుగ్రామాలకు చెందిన గ్రామీణ ప్రజల నుంచి ఎంపీడీవో కార్యాలయంలో ప్రజాపాలన దర ఖాస్తుల స్వీకరణ కార్యక్రమానికి ఎంపీడీవో రవీందర్, ప్రత్యేక కౌంటర్ ను ఏర్పాటు చేయించారు. ఇటీవల ప్రజాపాలన లో ప్రభుత్వం ప్రకటించిన 6గ్యా రంటీల పథకాలను అర్హులైన లబ్దిదారులు మరోసారి దరఖాస్తు చేసుకోవచ్చు అని ఎంపీడీవో తెలిపారు. గ్రామీణ ప్రజలు దరఖాస్తులు ఇచ్చేందుకు మండల కార్యాలయానికి బారులు తీరారు. ఉచిత విద్యుత్, 500రూ.గ్యాస్ సిలిండర్,ఇందిరమ్మ ఇళ్ల పథకాలకు దరఖాస్తులు చేసుకునేందుకు ప్రజలు పోటీపడ్డారు.

## ఉపాధిహామీ పనులపై సమీక్ష


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో సురేష్‌బాబు

రుద్రూరు, జూన్ 18 : రుద్రూరు మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం లో మంగళవారం ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్‌లతో సమీ క్షా సమావేశాన్ని ఏర్పా టు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సురేష్‌బాబు మాట్లాడుతూ రిజిష్టర్లను అప్‌డేట్ చేయాలని, ఉద్యానవన, పామ్‌పాండ్స్ కోసం భూమిని గుర్తించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో ఎంపీవో సాయిలు, ఈజీఎస్ ఏపీవో మనోహర్, టెక్నికల్ అసిస్టెంట్ ప్ర సాద్, ఉపాధిహామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నులి పురుగుల దినోత్సవాన్ని విజయవంతం చేయాలి


బోధన్ ఆర్డీవోతో మాట్లాడుతున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో

బోధన్‌రూరల్,జూన్18: గురువారం నులి పురుగుల దినోత్సవం నిర్వహించడం జరుగుతుందని బోధన్ డివిజన్‌లో 96,263మంది 19ఏళ్ల లోపు చిన్నారులు ఉన్నారని నులి పురుగుల దినోత్సవాన్ని విజయవంతం చేయాలని బోధన్ ఆర్డీవో రాజేశ్వర్ అన్నారు. బోధన్ డివిజన్‌లో 96,263మంది చిన్నారులు, విద్యార్థులు ఉన్నారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ విద్య సూపరిండెంట్ డాక్టర్ సమతలతో మాట్లాడారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో ఈ టాబ్లెట్‌లు ఇవ్వడం జరుగుతుందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలను మొదలుకుని కాలేజీల వరకు ఈ మాత్రలు ఇవ్వడం జరుగుతుందని ఒక సంవత్సరం నుండి 2సంవత్సరాల పిల్లలకు సగం టాబ్లెట్ ఆపై వారికి ఫుల్ టాబ్లెట్ ఇవ్వడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. అనంతరం డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ విద్య, మున్సిపల్ చైర్‌పర్సన్ తూము పద్మ శరత్ రెడ్డిని కలిశారు. కార్యక్రమం విజయవంతం కోసం ప్రణాళిక రూపొందించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది నిర్మల, కిరణ్, సంబంధిత వైద్య సిబ్బంది తదితరులున్నారు.

### ఘన్‌పూర్‌లో ఇంటింటా సర్వే

డిచ్‌పల్లి,జూన్ 18:మండలంలోని ఘన్‌పూర్‌లో మిష న్ భగీరథ కుళాయిల వివ రాలను గ్రామ కార్యదర్శి ను సీల్ అధ్వర్యంలో మంగళ వారం ఇంటింట సర్వే చేశారు. 100లీటర్ల నీళ్లు వస్తున్న యో లేవో అనే విషయం తెలుసుకునేందుకు ఈ సర్వే నిర్వహిస్తున్నమని ప్రతీఒక్కరు అధికారులకు సహక రించలన్నారు.

## గేటు దాటుతుండగా రైలు ఢీకొని కూలీ మృతి


మృతదేహాన్ని పరిశీలిస్తున్న రైల్వే పోలీసులు

నవీపేట,జూన్18: మండలంలోని ఫకీరాబాద్ రైల్వే గేటు సమీపంలో గేటు దాటుతుండగా బర్లకాడి సాయిలు(47)అనే కూలీ మృతి చెందారు. రైల్వే హెడ్‌కానిస్టేబుల్ జాన్, స్థానికులు తెలిపిన ప్రకారం ఎడపల్లి మండలం రాణాకలాన్‌కు చెందిన నలుగురు కూలీలు రెంజల్ మండలం తాడ్‌బిలోలిలో ఇల్లు కప్పడానికి అదివారం వెళ్లారు. సోమవారం రాత్రి వరకు పని చేసి తన స్వగ్రామానికి వెళ్లడానికి కాలి నడకన ఫకీరాబాద్ వచ్చారు. మూసి ఉన్న గేటు నుండి ముగ్గురు దాటగా వెనుక వచ్చిన సాయిలు గేటు దాటుతుండగా సోమవారం అర్ధరాత్రి నాగర్‌సోల్ నుండి నర్సాపూర్ వెళ్తున్న ఎక్స్‌ప్రెస్ రైలు ఢీకొనడంతో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## అల్బెండజోల్ మాత్రలపై అవగాహన

డొంకేశ్వర్, జూన్ 18: డొంకేశ్వర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అంగన్‌వాడి టీచర్‌లకు అల్బెండజోల్ మాత్రలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. 19ఏళ్ళలోపు పిల్లలకు అల్బెండజోల్ మాత్రలు ఉచితంగా ప్రభుత్వం పంపిణీ చేస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూపర్‌వైజర్ సురేందర్, ప్రమీల అన్నారు. ఈ మాత్రలు పంపిణీ చేసినట్లయితే పిల్లల్లో రక్తహీనత పెరిగి ఎదుగుదలకు తోడ్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అన్నపూర్ణ, ఆశకార్యకర్తలు, ఏఎన్‌ఎంలు, తదితరులు పాల్గొన్నారు.




దేవి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.30,6.00,9.15
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
మెగా 70 ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
లక్ష్మీ కళామందిర్ - అల్వాల్ 70 ఎంఎం ఎ/సి 11.30,2.30,6.30,9.30
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.50,1.50,4.50
కె.పి.సినిమాస్ - చందానగర్ 10.35,1.20,4.35,7.30,10.30
ఏషియన్ రాధిక - కాప్రా 4.50pm | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.15pm
[illegible] 1.35,4.35 | లక్ష్మీకళ - మూసాపేట 11.20,2.40,6.25



సంధ్య 35 ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
అర్జున్ 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.30,2.30,6.30,9.30 | రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
జగదాంబ 70 - ఘట్‌కేసర్ 2.30,9.30 | వెంకటరమణపద్మావతి - కాచిగూడ 2.30,9.15 | రామకృష్ణ 70ఎంఎం - అబిడ్స్ 2.30,9.15
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 10.45,1.30,8.05,10.50 | అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 4.50,10.10

| | | | | | |
|---|---|---|---|---|---|
| ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.00,1.35,4.30,7.40,10.45 | పివిఆర్ - ఎర్రమంజిల్ 11.00,4.35,7.50,11.05 | ఎం.పి మాల్ - కాచిగూడ 10.40,12.50,7.25,10.30 | ఏషియన్ సత్యం - అమీర్‌పేట 10.15,1.20,4.30,7.35,10.40 | [illegible] - బాలానగర్ 2.10,10.35 | తివోలి - సికింద్రాబాద్ 4.40,10.30 |
| సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 11.00,1.20,7.25,10.40 | పివిఆర్ - మహబూబ్ 10.45,1.45,7.50,11.05 | సిటీ క్యాపిటల్ [illegible] 10.35,1.10,7.45,10.40 | సినీ ప్లానెట్ - కొంపల్లి 10.40,1.40,7.30,10.30 | [illegible] - చందానగర్ 11.10,4.40,7.50,11.00 | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 11.00,1.50,7.30,10.30 |
| ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.10,1.25,4.40,7.55,11.10 | ప్రిస్టేజ్‌మాల్ - గచ్చిబౌలి 11.20,4.15,7.30,10.45 | [illegible] 10.05,1.20,7.25,10.40 | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.45,1.50,4.50,7.50,10.50 | సినీటౌన్ - మియాపూర్ | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,6.00 |
| ఆర్.కె. - బంజారాహిల్స్ 11.50,4.30,11.00 | అట్రియమ్ - గచ్చిబౌలి 11.10,4.10,7.25,10.40 | మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.00,1.20,7.50 | ఏషియన్ రాధిక - కాప్రా 10.50,7.35,10.30 | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 2.00,11.00 | [illegible] - చింతల్ 11.15,2.30,6.15,9.30 |
| ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 11.10,1.45,7.50,11.05 | ఎస్ఆర్ [illegible] - మల్లాపూర్ 11.10,4.15,7.05,10.20 | సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 10.30,1.30,10.45 | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.50,4.40,10.30 | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.45,4.35,7.15,10.15 | లక్ష్మీకళ [illegible] - మూసాపేట 2.40,9.40 |
| గలేరియా - పంజాగుట్ట 11.00,2.15,7.45,10.45 | [illegible] - బంజారాహిల్స్ 10.40,4.10,7.25,10.40 | మంత్రామాల్ - అత్తాపూర్ 11.00,2.00,7.20,10.20 | ఎంటెర్ సినీస్క్వేర్ - [illegible] 10.50,1.50,7.35,10.35 | [illegible] - అమీర్‌పేట 10.0,4.00,7.15,10.00 | [illegible] - బోలారం 10.30,1.45,4.45,8.00,11.00 |
| బికాప్ - హైటెక్‌సిటీ 10.35,4.15,7.30,10.45 | జివిఎస్ఎమ్ - మలేనగూడ 10.10,1.25,7.35,10.50 | సుధా - శాలిబండ 11.00,1.35,10.45 | [illegible] | ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 10.00,3.00,8.00,10.55 | కె.పి.సినిమాస్ - చందానగర్ 10.45,4.40,7.25,10.25 |
| | | డిఎస్‌ఎల్ మాల్ - ఉప్పల్ 10.50,1.45,10.45 | | | |

| | | | | |
|---|---|---|---|---|
| తార్కారి కాంప్లెక్స్ - ఐ.సి.బి.ఎల్ 11.15,2.15,6.15,9.15 | శ్రీలక్ష్మి 70 - కర్మన్‌ఘాట్ 2.30,9.30 | పెస్టేషన్ [illegible] 70 - ఖైరతాబాద్ 11.15,6.15 | సంతోష్ 70 - ఇబ్రహీంపట్నం 2.00,9.00 | స్వప్న 70 ఎ/సి - కాటెదాన్ 11.15,2.15,6.15,9.15 |
| ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.00,6.00 | సంగీత 70 - ఆర్.సి.పురం 11.00,2.30,6.00,9.30 | శ్రీ సాయిరాం 70 - మల్కాజ్‌గిరి 11.30,6.15 | సంపూర్ణ 70ఎంఎం - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15 | వైజయంతి - నాచారం 2.00,9.00 |
| ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00 | శివశక్తి 70ఎంఎం - కాప్రా 2.30,9.30 | విజేత 70 ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00 | శ్రీకృష్ణ 70ఎంఎం ఎ/సి - ఉప్పల్ 11.00,2.15,6.00,9.15 | రంగ 70 - జీడిమెట్ల 6.00,9.00 |
| శ్రీరాములు 70 - మూసాపేట 11.30,2.30,6.30,9.30 | ఈశ్వర్ 70 - అత్తాపూర్ 11.00,2.15,6.00,9.15 | పూజా 70 - బాలాపూర్ 2.15,9.15 | ఘణంగ 70ఎంఎం - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00 | సాయిరంగ 70 ఎ/సి - మియాపూర్ 11.00,6.00 |
| | | శ్రీరమణ 70 ఎ/సి - అంబర్‌పేట 2.00,9.00 | | BR హైటెక్ - మాదాపూర్ 2.15,9.15 |
| | | | | నర్తకి 70 - అల్వాల్ 2.30,9.30 |

MYTHRI MOVIE DISTRIBUTORS LLP

కార్పొరేట్, ప్రైవేటు ఆసుపత్రులకు దీటుగా

## ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో వైద్య సేవలు



మాట్లాడుతున్న డాక్టర్ ప్రతిమరాజ్

పెద్దబజార్, జూన్ 18: కార్పొరేట్, ప్రైవేటు ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో వివిధ రకాల వైద్య సేవలు అందుబాటులోకి తీసుకువచ్చినట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమరాజ్ తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈఆసుపత్రిలో ఇటీవల న్యూరోసర్జరీ సేవలను ప్రారంభించామని ప్రస్తుతం సూపర్ స్పెషాలిటీ సేవలలో భాగంగా యూరాలజీ సేవలను అందిస్తున్నామని తెలిపారు. ఇటీవల జరిగిన నియామకాల్లో జీజీహెచ్‌కి యూరాలజీ విభాగానికి చెందిన డాక్టర్ శబరినాథ్ రావడం ఇలాంటి శస్త్రచికిత్సలను విజయవంతం చేయడం చాలా సంతోషకరమని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ వారంలో షేక్ జానీ, రవిలకు మూత్రాశయంలో ఉన్న రాళ్లను శస్త్ర చికిత్స ద్వారా తొలగించడం జరిగిందన్నారు.ఈ శస్త్రచికిత్సలను డాక్టర్ శబరినాథ్ యూరాలజీ శస్త్రచికిత్స నిపుణుల ఆధ్వర్యంలో జరిపించడం జరిగిందన్నారు. మూత్రపిండాలకు మిగతా చికిత్సను కూడా అన్ని సమకూర్చుకొని త్వరలో చేస్తామని తెలిపారు. నిజామాబాద్ వాస్తవ్యులు ఎవరైనా మూత్రశయంలో రాళ్లతో ఇబ్బంది పడుతున్నవారు ప్రభుత్వ ఆసుపత్రిలో సంప్రదించాలని సూచించారు.ఈ శస్త్రచికిత్స చేయించుకున్న ఇద్దరు రోగులు ఆసుపత్రికి వచ్చి ఇక్కడి సేవలు బాగున్నాయని ఈశస్త్రచికిత్సలకు ప్రైవేటు ఆసుపత్రిలో సుమారులక్షా 50వేల నుంచి 2లక్షల వరకు ఖర్చుతో కూడుకున్న వైద్యాన్ని ఇక్కడ ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. వైద్యబృందం జనరల్ సర్జన్ సునీల్‌కుమార్, మత్తుడాక్టర్ కిరణ్‌మాదాల, తదితరులు పాల్గొన్నారు.

జూలై 7న అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ

## పీజీ పరీక్ష ఫీజు చెల్లించేందుకు చివరి గడువు

నిజామాబాద్ అర్బన్, జూన్ 18: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో పీజీ ప్రథమ, ద్వితీయ సంవత్సరం వార్షిక పరీక్ష ఫీజు కట్టుకునేందుకు జూలై 7వ తేదీ చివరి తేదీ అని రీజినల్ కోఆర్డినేటర్ రంజిత ఒక ప్రకటనలో తెలిపారు. రూ.500 అపరాధ రుసుముతో జూలై 14 వరకు చెల్లించవచ్చని పీజీ ద్వితీయ సంవత్సరం పరీక్షకు జూలై 31 నుంచి ఆగస్టు 4 వరకు, పీజీ మొదటి సంవత్సరం పరీక్షలు ఆగస్టు 9 నుంచి 13 వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎలాంటి అపరాద రుసుము లేకుండా ఒక్కో పేపర్‌కు రూ.200ల చొప్పున అభ్యర్థులు పరీక్ష ఫీజును అంబేద్కర్ వెబ్‌సైట్ ద్వారా చెల్లించవచ్చని ఇతర వివరాలకు 7382929612 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

## భీమ్‌గల్‌లో స్వర్ణకార సంఘం సభ్యుల నిరసన



నిరాహార దీక్ష చేపడుతున్న భీమ్‌గల్ పట్టణ స్వర్ణకార సంఘ సభ్యులు

భీమ్‌గల్‌రూరల్, జూన్18:హైదరాబాద్‌లో ఇందిరాపార్క్ ధర్నాచౌక్‌లో స్వర్ణకార హక్కులకోసం నిరాహార దీక్ష చేస్తున్న కొండోజు నర్సింహాచారికి మద్దతుగా సంఘీబావం తెలుపుతూ భీమ్‌గల్ పట్టణ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో మద్దతు తెలిపారు. రోజురోజుకు స్వర్ణకార వృత్తి అంతరించిపోతుందని దానినికాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతీఒక్కరిపైనా వుందని అన్నారు.

## బోధన్ ఎమ్మెల్యేను కలిసిన బినోల గ్రామస్థులు

నవీపేట,జూన్18: మండలంలోని బినోలకు చెందిన పలువురు నాయకులు, గ్రామస్థులు మంగళవారం బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని కలిశారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని ఆయన స్వగృహంలో కలిశారు. బినోల జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో అసంపూర్తిగా ఉన్న అదనపు గదుల నిర్మాణ పనులను చేపట్టాలని, గత వర్షాకాలం సీజన్‌లో బినోల నుండి నందిగామ వరకు ఉన్న బీటీ రోడ్డు పలు చోట్ల కొట్టుకుపోయినందున వెంటనే దానికి మరమ్మత్తులు చేపట్టే విధంగా చూడాలని కోరారు. సంబంధిత సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాంచందర్, విజయ్, మహేందర్, పోశెట్టి, బండమీది గంగాధర్, చంద్రమౌళి, ఖైసరుద్దీన్, మోహన్, నారాయణ తదితరులున్నారు. వీరితో పాటు పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షులు, బినోల పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్ రెడ్డి సైతం ఉన్నారు.

## మోర్తాడ్‌లో రైతు నాయకుడు బద్దం నర్సారెడ్డి వర్ధంతి

మోర్తాడ్, జూన్18 రైతు నాయకుడు వ్యవసాయదారుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు బద్దం నర్సారెడ్డి 20వ వర్ధంతిని రైతులు ఘనంగా జరుపుకున్నారు. మంగళవారం మండల కేంద్రంలోని వ్యవసాయదారుల సంఘం ఆవరణలో ప్రతిష్ఠించిన బద్దం నర్సారెడ్డి కాంస్య విగ్రహం వద్ద వర్ధంతిని జరుపుకున్నారు. సంఘం అధ్యక్షురాలు బద్దం సునీతనర్సారెడ్డి కూతురు పునుకుట్ల సరితరెడ్డి, రైతు నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రైతు నాయకులు రెంజర్ల గంగారాం, టీజీగంగారాం, సుంకెట రవి మాట్లాడుతూ ఆర్మూర్, భీమ్‌గల్ ప్రాంతాల అభివృద్ధి కోసం వ్యవసాయదారుల సంఘానికి స్థాపించారని అన్నారు. ఆయన నేతృత్వంలో అనేక రైతు ఉద్యమాలు నిర్వహించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తీగెల రమేష్‌రెడ్డి, వ్యవసాయదారుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ఇరిగేషన్, ట్రాన్స్‌కో అధికారుల నిర్లక్ష్యం

● అధ్వానంగా డీ28 ఉప కాలువ ● ప్రమాదకరంగా రహదారులపై గుంతలు ● విరిగి పడుతున్న స్తంభాలు, వేధిస్తున్న కరెంటు కోతలు



అంబం- కోటగిరి రహదారిలో కాలువ పక్కన ఏర్పడిన గుంత



కాలువలో తెగిబడ్డ విద్యుత్ వైర్లు

బోధన్‌రూరల్/వర్ని,జూన్18: ఇరిగేషన్, ట్రాన్స్‌కో అధికారుల నిర్లక్ష్యం అన్నదాతలకు శాపంగా మారింది. కోట్లాది రూపాయల నిధులతో నిజాంసాగర్ ప్రధాన కాలువకు అనుసంధానంగా ఉన్న డీ 28 ప్రధాన ఉప కాలువ అధ్వానంగా మారింది. రుద్రూరు, బోధన్, కోటగిరి, వర్ని, సాలూర మండలాలకు సాగునీరు అందించే ఈ కాలువలో పిచ్చి మొక్కలు, ముళ్ల చెట్లు ఏపుగా పెరిగి కనీసం మనుషులు కూడా నడవలేని దుస్థితిలో పూర్తిగా మూసుకుపోయింది. దీంతో చివరి ఆయకట్టుకు సాగునీరు సక్రమంగా అందక రైతులు ఆందోళన చెందుతున్నారు. కాలువకు ఇరువైపులా వేసిన విద్యుత్ స్తంభాలు విరిగి పడుతున్నాయి. వీటి నిర్వహణలో ఆయా శాఖల అధికారులు పూర్తి బాధ్యత రహితంగా పని చేస్తున్నారు. అవసరం లేకున్నా కొందరు రైతులు తూముల కుంజీలు స్వాహా ఇష్టారాజ్యంగా నీటిని వృథా చేస్తున్నారు. కొన్ని చోట్ల కాలువకు గండ్లు కొడుతున్న ఇరిగేషన్ అధికారులు పట్టించుకోవడం లేదు. అంబం సమీపంలో గిర్దేడు తూము వద్ద ప్రమాదకరంగా గుంత ఏర్పడి గుంత కాలువ తూముకు అనుకోవడంతో ప్రయాణికులు తరుచూ రోడ్డు ప్రమాదాలకు గురై ఆసుపత్రుల పాలవుతున్నారు. గిర్దేడు తూము ద్వారా సుమారు 90ఎకరాలకు నీటి సరఫరా అవసరం కాగా కేవలం పదెకరాల లోపు వారు పరిమితికి మించి నీటిని వదులుతున్నారు. దీంతో నీరంత చివరి ఆయకట్టుకు చేరలేక కాలువ అధ్వానంగా మారడంతో వృథాగా పోతోంది. ఈ విషయమై పలుమార్లు ఇరిగేషన్ అధికారులకు మొర పెట్టుకున్న పట్టించుకున్న దాఖలాలు లేవు. ఇకనైనా డీ28కాలువ ప్రమాదకర గుంతల మరమ్మత్తుకు విద్యుత్ అంతరాయానికి ఆయా శాఖల అధికారులు చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

### కాలువను పూర్తిగా ఆధునీకరణలోకి తెస్తాం

డీ28 కాలువ అధ్వానంపై ఇరిగేషన్ శాఖ ఏఈ సత్యనారాయణను వివరణ కోరగా కాలువ అధ్వానంగా మారిన విషయంపై ప్రతిపాదనలు రూపొందించి ప్రభుత్వానికి పంపడం జరిగిందని తెలిపారు. సాలూర మండల చివరి ఆయకట్టు వరకు సాగునీటిని సరఫరా చేసేందుకు పూర్తిగా ఆధునీకరిస్తామని చెప్పారు. గండ్లు కొట్టినా, వృథాగా నీటిని వదిలిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు చేపడతామని హెచ్చరించారు. రహదారిపై కాలువకు అనుకుని ఉన్న ప్రదేశాల్లో ఏర్పడిన గుంతలు పూడ్చి కొత్తగా తూముల నిర్మాణం చేపడతామని అవసరం మేరకే నీటి సరఫరాను చేస్తామని స్పష్టం చేశారు.

-సత్యనారాయణ, ఇరిగేషన్ ఏఈ

# స్టూడెంట్ మార్చ్‌ను జయప్రదం చేయండి

నిజామాబాద్ అర్బన్, జూన్ 18: నీట్ విద్యార్థులకు న్యాయం చేయాలని కోరుతూ ఎన్ఎస్‌యూఐ, ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ, ఏఐపీఎస్‌యూ, ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించనున్న స్టూడెంట్ మార్చ్‌ను జయప్రదం చేయాలని అలాగే అనుమతి ఇవ్వాలని కోరుతూ నిజామాబాద్ ఏసీపీకి మంగళవారం విద్యార్థి సంఘాల నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐపీఎస్‌యు జిల్లా కార్యదర్శి అనిల్ మాట్లాడుతూ బుధవారం జిల్లా కేంద్రంలోని రాజీవ్‌గాంధీ ఆడిటోరియం నుంచి ఎన్టీఆర్ చౌరస్తా వరకు నీట్ ఫలితాల్లో జరిగిన అవకతవకలకు వ్యతిరేకంగా నిరసన చేపట్టడం జరుగుతుందని విద్యార్థులంతా పాల్గొని ఈ ర్యాలీని జయప్రదం చేయాలన్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలల్లో చదివేందుకు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించిన నీట్ పరీక్ష ఫలితాలపై అనేక అనుమానాలు వెలువడుతున్న తరుణంలో పరీక్ష నిర్వహించిన తీరుపై కేంద్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలన్నారు. సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జిచే విచారణ జరిపి బాధ్యులు ఎవరైనా కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు వేణురాజ్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి విఘ్నేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షురాలు అంజలి, పీడీఎస్‌యు జిల్లా కార్యదర్శి గణేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మహేష్, తదితరులు పాల్గొన్నారు.



ఏసీపీకి వినతిపత్రం అందజేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

## ఆత్మను ఏకం చేసేదే యోగా : అర్బన్ ఎమ్మెల్యే



యోగా చేస్తున్న దృశ్యం

పెద్దబజార్, జూన్ 18: తనువు, మనస్సు, ఆత్మను ఏకం చేసేదే యోగా అని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. మంగళవారం నగరంలోని తిలక్‌గార్డెన్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని వాసవీక్లబ్, సీనియర్ సిటీజన్స్, వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యోగా శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా అంటే వ్యాయామ సాధనాల సమహారాల ఆధ్యాత్మిక రూపమని ఇది హిందుత్వ ఆధ్యాత్మిక సాధనలో ఒక భాగమని అన్నారు. ధ్యానయోగం ఆధ్యాత్మిక సాధనకు మానసిక ఆరోగ్యానికి చక్కగా తోడ్పడుతుందన్నారు. యోగా అనేది ఆనాడు దేవతలు, మునులు, మహర్షుల కాలం నుంచి చూస్తున్నామని పరమశివుని దగ్గర నుంచి మొదలు పెడితే స్వామి వివేకానంద, బుద్ధుడు, మన దేశ ప్రధాని నరేంద్రమోదీ, రాందేవ్‌బాబా లాంటి మహానుభావులు యోగా ప్రాముఖ్యతను ప్రపంచ దేశాలకు చాటిచెప్పడం జరిగిందన్నారు. ఈనెల 21న యోగా దినోత్సవాన్ని ఇంటర్నేషనల్ యోగా డేగా జరుపుకునే విధంగా 177 దేశాలు ఐక్య రాజ్యసమితిలో అంగీకారం తెలపడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు భూమయ్య, దేవేందర్, రవీందర్, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరి యువకులపై కేసు నమోదు

ఖిల్లా, జూన్ 18: నగరంలోని ఐదవ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న ఏఎస్సై, సిబ్బందిపై మద్యం మత్తులో ఉన్న ఇద్దరు యువకులు దాడికి యత్నం చేయగా వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై అశోక్ తెలిపారు. పెట్రోలింగ్‌లో భాగంగా 5వ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల హష్మీకాలనీ నల్లపోచమ్మ టెంపుల్ సమీపంలో విధులు నిర్వహిస్తున్న ఏఎస్సై, సిబ్బందిపై ఖలీమ్, అర్బాస్ ఇద్దరు యువకులు దుర్భాషలాడి వాగ్వాదానికి దిగి విధులకు ఆటంకం కలిగించే ప్రయత్నం చేశారని ఎస్సై తెలిపారు. ఇద్దరు యువకులపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు తెలిపారు.

విజయ్ ఇంజనీరింగ్ కళాశాలలో

## ఎంబీఏ విద్యార్థులకు వీడ్కోలు

మాక్లూర్ , జూన్ 18: మండలంలోని దాసనగర్ గ్రామశివారులో గల విజయ్ రూరల్ ఇంజనీరింగ్ కళాశాలలో సీనియర్ ఎంబీఏ విద్యార్థులకు జూనియర్ విద్యార్థులు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గణేష్ మాట్లాడుతూ ఎంబీఏ విద్యకు ఉద్యోగానికి తొలిమెట్టుగా భావించి రూపుదిద్దుకోవాలన్నారు. అనంతరం కళాశాలలో విద్యార్థులు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ నరేందర్‌రెడ్డి, కార్యదర్శి అమృతలతతో పాటు ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథపై ఇంటింటా సర్వే

బోధన్‌రూరల్,జూన్ 18: బోధన్ మండలంలోని పెంటాకలాన్, బర్దీపూర్, భూలక్ష్మి క్యాంప్ తదితర గ్రామాలలో మంగళవారం మిషన్ భగీరథపై ఇంటింటా సర్వే నిర్వహించారు. మిషన్ భగీరథ ద్వారా నీరు ప్రతిరోజు వస్తున్నాయా లేదా అని అధికారులు ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు తాగునీటిని అందించడం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంపీవో మధుకర్ పేర్కొన్నారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి రేఖ, సిబ్బంది తదితరులున్నారు.



ఇంటింటా సర్వే నిర్వహిస్తున్న దృశ్యం

## టాక్స్ బార్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక

నిజామాబాద్ అర్బన్, జూన్ 18: నిజామాబాద్ టాక్స్ బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక మంగళవారం నిర్వహించారు. అధ్యక్షుడిగా ఇంగు రాజేశ్వర్, కార్యదర్శిగా వేములపాటి రవీందర్, కోశాధికారిగా ఫణిచక్రవర్తిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తనపై నమ్మకంతో తమను ఎన్నుకున్న సభ్యులందరికి ధన్యవాదాలు తెలియజేశారు.

## విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ



మాక్లూర్‌లో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేస్తున్న జడ్పీచైర్మన్

మాక్లూర్ , జూన్ 18: మండలంలోని కేజీబీవీ పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు జిల్లా పరిషత్ చైర్మన దాదన్నగారి విఠల్‌రావు పాఠ్యపుస్తకాల తో పాటు నోట్ బుక్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో క్రాంతి, ఎంఈవో రాజగంగారెడ్డి, ఎంపీటీసీ వెంకటేశ్వర్‌రావు,పాఠశాలసిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

మోపాల్: మండల కేంద్రంలో ఉన్న కస్తూర్బా పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు మంగళవారం ఉపాధ్యాయులు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు.పాఠ్యపుస్తకాలతో పాటు యూనిఫాంలను కూడా అందజేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులు ఉన్నతమైన స్థాయికి ఎదగాలని కోరారు. చదువుతో పాటు వివిధ క్రీడారంగాల్లో కూడా రాణించాలని సూచించారు. పాఠశాలల్లో ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధగా విని విద్యార్థులు తమ ఆశ యాలకు అనుగుణంగా ఎదగాలని పాఠశాల ప్రిన్సిపల్ విద్యార్థులకు సూచించారు. ఈకార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు,విద్యార్థులు, ఉపా ధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అర్థమయ్యేలా విద్యాబోధన చేయాలి

కమ్మర్‌పల్లి,జూన్18: రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అందజేస్తున్న సదుపాయలకు అనుగుణంగా వారికి పూర్తి స్థాయిలో అర్థమయ్యేలా విద్యాబోధన నందించాలని కమ్మర్‌పల్లి మండల విద్యాధికారి ఎస్ ఆంధ్రయ్య అన్నారు. మంగళవారం చౌట్‌పల్లి బాలికల ప్రాథమికోన్నతపాఠశాలలో విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న ఏకరూప దుస్తులను ఆయన పంపిణీచేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజత్‌సుల్తాన్,అమ్మఆదర్శ పాఠశాల అధ్యక్షురాలు పిరమ, ఐకేపీ సీసీ, ఉపాధ్యాయులు విద్యార్థులు ఉన్నారు.

## హాస్టల్‌లో చేరడానికి దరఖాస్తుల ఆహ్వానం

సిరికొండ జూన్ 18: సిరికొండలో గల సాంఘీక సంక్షేమ వసతి గృహంలో(ఎస్‌సి)చేరాలనుకునే విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని సంక్షేమాధికారి సాయికుమార్ గౌడ్ కోరారు. 5వ తరగతి నుంచి 10వ తరగతి చదివే విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. ఎలాంటి రాత పరీక్ష లేకుండానే హాస్టల్లో చేరవచ్చన్నారు.చేరాలనుకునే వారు ఆధార్‌కార్డు,కుల,ఆదాయ ధ్రువ పత్రాలతో పాటు నాలుగు ఫొటోలు, రేషన్ కార్డు జిరాక్స్ పత్రాలు తీసుకుని హాస్టల్‌లో సంక్షేమ అధికారిని కలువాలని కోరారు. వివరాలకు సెల్ నెంబర్ 7997802943,9493927414 నెబర్లకు కాల్ చేసితెలుసుకోవచ్చని సంక్షేమాధికారి సాయికుమార్‌గౌడ్ కోరారు.

## ప్రజాపాలనకు దరఖాస్తులు



దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు

మోపాల్, జూన్ 18: మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను విన్నవించేందుకు మంగళవారం మోపాల్ మండల పరిషత్ కార్యాలయంలో ఆయా గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి దరఖాస్తులు చేశారు. ఉచిత సిలిండర్‌తో పాటు విద్యుత్ జీరో బిల్ రావడం లేదని, రేషన్ కార్డుల్లో పేర్లను నమోదు చేయాలని ప్రజలు దరఖాస్తులు చేసుకున్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు లేకపోవడంతో గ్రామాల్లో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని ప్రజలు మండల స్థాయి అధికారులకు వివరించారు. కొన్ని గ్రామాల్లో గ్రామ కార్యదర్శులు అందుబాటులో లేకపోవడంతో తమకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని మండల స్థాయి అధికారులకు వివరించారు. గ్రామాల్లో గ్రామస్థాయి అధికారులు అందుబాటులో ఉండే విధంగా చూడాలని కోరారు. గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఉన్నతాధికారులు గ్రామాల్లోకి వచ్చి తెలుసుకోవాలని అన్నారు. మండలంలోని మోపాల్, సిర్పూర్, న్యాల్‌కల్, మంచిప్ప, ముదక్‌పల్లి, కంజర్, తదితర గ్రామాల నుంచి ప్రజలు దరఖాస్తులు చేసుకున్నారు.

## చకచకా వంద పడకల ఆసుపత్రి నిర్మాణం



ధర్పల్లిలో కొనసాగుతున్న ఆసుపత్రి నిర్మాణ పనులు

ధర్పల్లి, జూన్ 18:మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న వంద పడకల ఆసుపత్రి నిర్మాణం పనులు చక చకా జరుగుతున్నాయి. ఇటీవల నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి పనులకు శంకుస్థాపన చేశారు. ఇక్కడ గతంలో ఉన్న 30 పడకల ఆసుపత్రిని బీసీ వసతి గృహంలోకి తాత్కాలికంగా మార్చారు. మెరుగైన వైద్య సేవలు అందించడమే సంకల్పంతో ప్రభుత్వం వంద పడకల ఆసుపత్రి నిర్మాణానికి రూ.33.15 కోట్లు మంజూరు చేసింది. ప్రస్తుతం ఈ ఆసుపత్రి వైద్య విధానపరిషత్ లోకి వెళ్లింది. ఇంతకు ముందు సామాజిక ఆరోగ్య కేంద్రంగా ఉన్న ఈ ఆసుపత్రిని అప్‌గ్రేడ్ చేసి వైద్య విధానపరిషత్‌లోకి మార్చారు. ప్రతి నియోజకవర్గానికి వంద పడకల ఆసుపత్రిని నిర్మించి గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయం అందించేందుకు ఈ ఆసుపత్రిని మండల కేంద్రంలో ఏర్పాటు చేశారు. ఏడాదిన్నరలోపు నిర్మాణం పనులు పూర్తిచేసి అందుబాటులోకి తీసుకొస్తామని అధికారులు అంటున్నారు. ప్రస్తుతం ఇన్‌చార్జి వైద్యులతో సేవలు అందుతున్నాయి. ధర్పల్లి, సిరికొండ, ఇందల్వాయి, జక్రాన్‌పల్లి మండలాల ప్రజలకు ఈ ఆసుపత్రి అందుబాటులోకి వస్తే కార్పొరేట్‌కు ధీటుగా వైద్యాన్ని అందించవచ్చని అంటున్నారు. ఆసుపత్రి నిర్మాణం కోసం స్థల సేకరణలో కొద్దిమేర వివాదం నెలకొంది. చివరికి మండల కేంద్రంలో గల ప్రస్తుతం ఉన్న 30పడకల ఆసుపత్రిలో ఈ నిర్మాణం పనులు చకచకా జరుగుతున్నాయి. ఇక్కడున్న ఆసుపత్రిని కూల్చివేస్తున్నారు. వంద పడకల ఆసుపత్రి పూర్తయితే 30 రకాల వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి. సకాలంలో ఆసుపత్రిని పూర్తి చేయాలని ఆయా మండలాల ప్రజలు కోరుతున్నారు.

## 20న నగరంలో జాబ్‌మేళా

నిజామాబాద్ అర్బన్, జూన్ 18: ఈనెల 20న జిల్లాలోని నిరుద్యోగులకు ప్రైవేటురంగంలో ఉద్యోగాల కోసం జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి సిరిమల్ల శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలి పారు. ముత్తూట్ ఫైనాన్స్ వారు నియామకాలు చేయనున్నారని బ్రాంచ్ మేనేజర్, అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్, కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటీవ్, జూనియర్ రిలేషన్‌షిప్ ఎగ్జిక్యూటీవ్, ఇంటర్న్ గ్రాడ్యుయేట్ ట్రైనీ ఉద్యోగాల కోసం ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇంటర్మీడియెట్, ఏదైనా డిగ్రీ, బీబీఏ, ఎంబీఏ అర్హత కలిగి 18-30 సంవత్సరాల వయస్సు కలిగిన వారు ఈనెల 20న ఉదయం 10.30లకు జిల్లా కేంద్రంలోని శివాజీనగర్‌లోగల జిల్లా ఉపాధి కార్యాలయంలో హాజరుకావాలన్నారు.ఇతరవివరాలకు 9581768413, 9948748428 నెంబర్లను సంప్రదించాలని రెజ్యూమ్, బయోడేటా, ఆధార్‌కార్డు,ఎస్సెస్సీ మెమో, పాస్‌పోర్టు సైజు ఫొటోలతో అభ్యర్థులు హాజరుకావాలన్నారు.


CLASSIFIEDS

ఉద్యోగ అవకాశాలు

★ యాదగిరి గుట్ట హైదరాబాద్ లోని ప్రముఖ రియల్ ఎస్టేట్ నందు పనిచేయుటకు మంచి నైపుణ్యము గల యువకుల కావలెను. జీతం : 10,000 నుండి 30,000 వరకు ఆసక్తి గలవారు సంప్రదించగలరు. వసతులు వర్తిస్తాయి. సంప్ర : సెల్ : 97011 16106, 99638 74875 AJK-185880

AYURVEDA

★ ధన్వంతరి ఆయుర్వేద పరిహారం మీ లైంగిక సమస్యలకి మా నూతన చికిత్స ద్వారా మీ ఇంద్రియమును ఏడు నుండి ఎనిమిది ఇంచులు పొడవు అలాగే 3-4 ఇంచుల లావు చక్కగా దృఢంగా చేసుకోండి. లైంగిక సామర్థ్యాన్ని 30 నుంచి 40 నిమిషాల వరకు పెంచుకోండి. వెంటనే కాల్ చేయండి. 7411665060 AJH-032398

Classifieds ఆంధ్రజ్యోతి మీ అభిమాన దినపత్రిక కల్పిస్తోంది ఒక చక్కటి అవకాశం

ప్రతి రోజూ... క్లాసిఫైడ్స్

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

-: సంప్రదించవల్సిన నెంబరు :-

నిజామాబాద్: 99484 06282


## చికెన్ ధరలు

| రకం | లైవ్ | విత్‌స్కిన్ | స్కిన్‌లెస్ |
| --- | --- | --- | --- |
| సుగుణ (కిలో) | రూ.150 | రూ.280 | రూ. 300 |
| వెన్‌కాబ్(కిలో) | రూ.155 | రూ.285 | రూ. 305 |

## బంగారం ధరలు

| బిస్కెట్ (10 గ్రా.) | ఆర్నమెంట్(10 గ్రా.) | వెండి(10 గ్రా.) |
| --- | --- | --- |
| రూ.72500 | రూ.66.800 | రూ.915 |

## సినిమా గైడ్ నిజామాబాద్

**పీవీఆర్ మల్టీప్లెక్స్.. వేణుమాల్**

స్క్రీన్-1 : హరోం హర (10.45, 7.25, 10.40)
: ఇన్‌సైడ్ ఔట్-2 (ఇంగ్లీష్ 3డి) (2.00)
: మహారాజ (4.20)

స్క్రీన్-2 : ఇన్‌సైడ్ ఔట్-2 (ఇంగ్లీష్ 3డి) (11.25, 5.00)
: మనమే (1.45, 7.20, 10.35)

స్క్రీన్-3 : మహారాజ (10.45, 10.40)
: మ్యూజిక్ షాప్ మూర్తి (1.50)
: హరోం హర (4.40)
: నీదారే నీకథ (7.55)

స్క్రీన్-4 : చందు ఛాంపియన్ (హిందీ) (10.15, 1.25, 7.20, 10.30)
: ముంజియా (హిందీ) (4.35)

**ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్..**

స్క్రీన్-1 : మనమే (10.50, 1.45, 4.40, 7.35, 10.30)

స్క్రీన్-2 : మహారాజ (1.45, 4.45, 7.45)
: హరోం హర (10.30)

స్క్రీన్-3 : మహారాజ (10.40)
: హరోం హర (1.40, 7.35)
: నీదారే నీకథ (4.45)

దేవి : మహారాజ (11.15, 2.15, 6.15, 9.15)

నటరాజ్ : చందు ఛాంపియన్ (11.15, 2.15, 6.15, 9.15)

విజయ్ : హరోంహర (11.15, 2.15, 6.15, 9.15)

- నిజామాబాద్ అర్బన్